TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 28

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | మంగళవారం 07 మే 2024 | పేజీలు 5

# జన జాతర

## నేడు కరీంనగర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### బహిరంగ సభకు ఏర్పాట్లు సిద్ధం చేసిన కాంగ్రెస్ నేతలు

### అన్ని నియోజకవర్గాల నుంచి భారీగా జనసమీకరణ

### సభ స్థలాన్ని పరిశీలించిన డీసీసీ ప్రెసిడెంట్ కవ్వంపల్లి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో జోష్ కనిపిస్తోంది. అదే జోష్‌ను అలాగే కొనసాగిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లోనూ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని ఉవ్విల్లూరు తోంది. అందులో భాగంగానే.. జన జాతర పేరిట బహిరంగ సభలు నిర్వహి స్తోంది. జన జాతర సభలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు పలువురు ముఖ్యనేతలు హాజరవుతూ.. పార్టీ శ్రేణులు, ప్రజల్లో ఉత్సాహం నింపుతున్నారు. అందులో భాగంగా నేడు ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ వేదికగా ఆ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు లక్ష్యంగా భారీ బహిరంగ సభ నిర్వహి స్తున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ హాజరవుతున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు నిర్వహించను న్న ఈ సభ కోసం నియో జకవర్గాల వారీగా భారీగా జనసమీకరణ చేసేందుకు నాయకులు సన్నద్ధం అయ్యారు.

02






# యూత్ ఐకాన్... సంజయ్

## మోదీ గుండెలో బండికి ప్రత్యేక స్థానం

### తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై

బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ యూత్ ఐకాన్ అని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుండెల్లో సంజయ్ కుమార్‌కు ప్రత్యేక స్థానం ఉందని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ ఆఫీసర్ అన్నామలై అన్నారు. దక్షిణ భారత దేశంలో బీజేపీని బలోపేతం చేసేందుకు ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారని చెప్పారు. బండి సంజయ్ చేసిన పోరాటాలు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. సంజయ్ పాదయాత్ర స్ఫూర్తితోనే తమిళనాడులో తాను పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు.

03



4

# తప్పు చేసి ఉంటే నన్ను క్షమించండి..

మాజీ మంత్రి కేటీఆర్

GENERAL NEWS



- నేడు కరీంనగర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బహిరంగ సభకు ఏర్పాట్లు సిద్ధం చేసిన కాంగ్రెస్ నేతలు
- అన్ని నియోజకవర్గాల నుంచి భారీగా జనసమీకరణ
- సభ స్థలాన్ని పరిశీలించిన డీసీసీ ప్రెసిడెంట్ కవ్వంపల్లి

# జన జాతర

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో జోష్ కనిపిస్తోంది. అదే జోష్‌ను అలాగే కొనసాగిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లోనూ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని ఉవ్విల్లూరుతోంది. అందులో భాగంగానే.. జన జాతర పేరిట బహిరంగ సభలు నిర్వహిస్తోంది. జన జాతర సభలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరవుతూ.. పార్టీ శ్రేణులు, ప్రజల్లో ఉత్సాహం నింపుతున్నారు. అందులో భాగంగా నేడు ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ వేదికగా ఆ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు లక్ష్యంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ హాజరవుతున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న ఈ సభ కోసం నియోజకవర్గాల వారీగా భారీగా జనసమీకరణ చేసేందుకు నాయకులు సన్నద్ధం అయ్యారు.

**కాంగ్రెస్‌కు చాలెంజ్‌గా కరీంనగర్ సీటు**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ సీటును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఎందుకంటే ఇక్కడ సిట్టింగ్ ఎంపీ బీజేపీకి చెందిన బండి సంజయ్ ఉన్నారు. ఆయన గతంలో పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగానూ కొనసాగారు. అంతేకాదు.. ప్రస్తుతం పార్టీలోనూ కీలక పాత్ర పోషిస్తూనే ఉన్నారు. దాంతో ఈసారి సంజయ్‌ని ఎలా అయినా ఓడగొట్టాలని కాంగ్రెస్ నేతలు ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తుండడంతో కార్యకర్తలంతా గెలుపు కోసం పోరాడుతూనే ఉన్నారు. ప్రభాకర్ సైతం నిత్యం పార్టీ కార్యకర్తలతో మీటింగులు, స్ట్రీట్ కార్నర్ మీటింగులతో దూసుకెళ్తున్నారు. మంత్రి అయ్యాక పొన్నంకు మొదటి ఎన్నికలు కావడంతో ఆయన సైతం చాలెంజ్‌గానే తీసుకున్నారు. అందుకే.. ఇక్కడ ఎలా అయినా కాంగ్రెస్ పార్టీ సత్తాచాటాలని ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన నేతలు**

ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న జన జాతర బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి సభాస్థలితోపాటు హెలిప్యాడ్ ప్రదేశాన్ని పరిశీలించారు. దాదాపు 50 వేల మంది ఈ సభకు హాజరు కానున్న నేపథ్యంలో అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంచినీరు, మజ్జిగతో పాటు మహిళలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి అన్ని చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, సభను పర్యవేక్షిస్తున్న బాధ్యులతో చెప్పారు. సత్యనారాయణతోపాటు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు మల్యాల సుజిత్ కుమార్, అన్నమనేని నర్సింగరావు, ఎస్.కె సిరాజ్ హుస్సేన్, కాంగ్రెస్ నేతలు అబ్దుల్ రెహమాన్, ఎస్ ఏ మోసీన్, ముస్తాక్ అహ్మద్, గోపాల్ రెడ్డి, పొన్నం మధు మొహమ్మద్ ఆమీర్ తదితరులు ఉన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**ఎమ్మెల్యే సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గంగాధర:**

పార్లమెంట్ ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా కారు దిగి హస్తం గూటికి చేరుతున్నారు. తాజాగా గంగాధర మండలం ఒద్యారం, గోపాల్‌రావుపల్లి గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు 200 మంది బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒద్యారం గ్రామానికి చెందిన భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి బాల సంకుల అనంతరావు, గోపాల్ రావుపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కోల అనిల్, మాజీ ఉపసర్పంచ్ ఇండ్ల కొమరయ్య, మాజీ వార్డు సభ్యులు ఇట్ల తిరుపతి, రమేష్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. గంగాధరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వీరికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి చెందడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర వైస్ ఎంపీపీ కంకణాల రాజగోపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ శ్రేణుల బైక్ ర్యాలీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:**

కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌కు మద్దతుగా సోమవారం ఆ పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని నియోజకవర్గం కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ప్రారంభించారు. గన్నేరువరం నుంచి మండలంలోని ఆయా గ్రామాల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భద్రత, అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యమన్నారు. మోడీ అధ్వర్యంలో మళ్లీ ప్రధానిని చేయడానికి అవకాశం వచ్చిందన్నారు. తెలంగాణలో అన్ని బీజేపీ ఎంపీ స్థానాలను గెలిపించుకోవాలని కోరారు. దేశంలో సుస్థిర, అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. యువతకు, అన్నీ వర్గాల ప్రజలకూ బీజేపీ భద్రత ఇస్తుందన్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకమనే ప్రతిపక్షాల ఆరోపణలను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ బైక్ ర్యాలీలో బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్‌తోపాటు నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోనే యువతకు పెద్దపీట

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**



కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ యువతకు అత్యంత ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని యువతకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని, నేటి యువత ఒక్కసారి ఆలోచించాలని కవ్వంపల్లి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తి రమేష్ గౌడ్ స్పష్టం చేశారు. యువతను పెడదారి పట్టిస్తున్న బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్మవద్దని, చేతి గుర్తుపై ఓటు వేసి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉద్యోగ ఉపాధి కల్పనలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు విఫలం చెందాయని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆ పార్టీలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు నెలల్లోనే 37 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఎన్నికల కోడ్ వల్ల ఇప్పుడు ఆగిపోయిందని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం మరో 1,70,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రాగలవని ఆయన స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ 9,10వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్, బండి వేణు, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, ఇష్కిళ్ళ ఐలయ్య, బొనగం రమేష్, రొడ్డ మల్లేశం, బోనగం లక్ష్మీనారాయణ, లింగాల లక్ష్మణ్, బోనగిరి ఎల్లయ్య, ప్రభాకర్, దుర్గయ్య, మల్లయ్య, సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# యూత్ ఐకాన్... సంజయ్

**మోదీ గుండెలో బండికి ప్రత్యేక స్థానం**
**సౌతిండియాలో పార్టీ బలోపేతానికే జాతీయ స్థాయి పదవి**
**బండి స్ఫూర్తితోనే తమిళనాడులో పాదయాత్ర చేసిన తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ యూత్ ఐకాన్ అని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుండెల్లో సంజయ్ కుమార్‌కు ప్రత్యేక స్థానం ఉందని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ ఆఫీసర్ అన్నామలై అన్నారు. దక్షిణ భారత దేశంలో బీజేపీని బలోపేతం చేసేందుకు ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారని చెప్పారు. బండి సంజయ్ చేసిన పోరాటాలు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. సంజయ్ పాదయాత్ర స్ఫూర్తితోనే తమిళనాడులో తాను పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి లాఠీలు, కేసులకు భయపడకుండా జైలుకు వెళ్లిన చరిత్ర సంజయ్ కే సొంతమన్నారు. బండి సంజయ్ గెలిస్తే సామాన్యుడు గెలిచినట్లేనన్నారు. మొత్తం పోలైన ఓట్లలో 60 శాతం ఓట్లు బండి సంజయ్ కే పడేలా ఇంటింటికీ తిరిగి గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళనానికి బండి సంజయ్‌తోపాటు తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నామలై మాట్లాడుతూ.. 'అందరికీ నమస్కారం.. అందమైన తెలుగు భాషను మాట్లాడలేకపోతున్నందుకు క్షమించాలి. బండి సంజయ్ అద్భుతమైన నాయకుడు. ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటుతున్నడు. పోరాట యోధుడు. బండి సంజయ్ తెలంగాణకే కాదు.. దక్షిన భారతదేశానికి నాయకుడిని అందించారు. బండి సంజయ్ పాదయాత్ర స్ఫూర్తితోనే నేను తమిళనాడులో పాదయాత్ర చేసిన. నాకు ఏ నాయకుడు అధ్యక్షహోదాలో ఉంటూ అరెస్ట్ కాలేదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి చేస్తే.. దానిపై పోరాడినందుకు అనేకసార్లు అరెస్టయిన నాయకుడు బండి సంజయ్. ఆయన సేవలను గుర్తించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించింది. ఆయన దక్షిణ భారత దేశంలో పార్టీని బలోపేతం చేస్తారనే నమ్మకం ఉంది' అని చెప్పారు. 'బండి సంజయ్ యూత్ ఐకాన్. యువత ఆలోచనలను, ఆవేశాన్ని, కుటుంబ పాలన అవినీతి పోరును ప్రదర్శిస్తున్నారు. అందుకే బండి సంజయ్ చారిత్రాత్మక విజయాన్ని కరీంనగర్ ప్రజలు అందించబోతున్నారనే నమ్మకం ఉంది. కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో ఓట్లు దండుకుని గద్దె నెక్కాక వాటిని పూర్తిగా విస్మరించింది' అని అన్నారు. బండి సంజయ్ నాయకత్వంలో పోరాటాలే కాదు.. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు కూడా తీసుకొచ్చి అభివృద్ధి చేశారని అన్నారు. రైతులు, యువత, మహిళల, విద్యార్థుల వ్యతిరేకి ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమే అని, ఇకపై ఒక్కో యువ మోర్చా నాయకుడు.. 100 మంది బీజేపీయేతర ఇండ్లకు వెళ్లాలని, వారిని ఒప్పించాలని సూచించారు. సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రకు తాను రెండుసార్లు వచ్చానని, విపరీతమైన ఎండలో, చెమట చిందిస్తూ చిరునవ్వు నవ్వుతూ తనవద్దకు పోటీలు పడుతూ వస్తున్న వాళ్లకు సెల్ఫీలిస్తూ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేశారని, బండి సంజయ్‌కు 60 శాతం ఓట్లు రావాలని, మిగిలిన పార్టీలకు 40 శాతం పడాలని అని కోరారు.

**గాడిద గుడ్డు గుర్తుతో రేవంత్..**

తాము పువ్వు గుర్తుపై ఓటేయాలని తిరుగుతుంటే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గాడిద గుడ్డు గుర్తు పట్టుకుని తిరుగుతున్నరని, కాబట్టి కాంగ్రెస్‌కు ఓటేయాలనుకునే వాళ్లు బ్యాలెట్‌లో గాడిద గుడ్డు గుర్తు ఉంటేనే ఓటేయండి అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభ్యర్థి సంజయ్ ఎద్దేవా చేశారు. భారతదేశ సింగమలై.. మన అన్నామలై అని, అత్యున్నతమైన ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి బీజేపీలో చేరి ప్రజాసమస్యలపై యుద్ధం చేస్తున్న నేత అన్నామలై అని బండి సంజయ్ కుమార్ అన్నారు. నిరంతరం పాదయాత్ర చేస్తూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్న నాయకుడు. తమిళనాడులో బీజేపీ శక్తివంతం గా తయారు కావడంలో అన్నామలై కీలక పాత్ర పోషించారన్నారు. యూపీఏ 10 ఏళ్లలో రూ. 12 లక్షల కోట్ల స్కాంలకు పాల్పడిందని, 2జీ, బొగ్గు, సహారా సహా గాలి, నీటితోసహా అన్ని రకాల స్కాంలకు పాల్పడిందన్నారు.

# సేకరించిన విరాళాలు తిరిగి ఇవ్వాలి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:**

గన్నేరువరం మండల పరిధిలోని మాదాపూర్ గ్రామంలో గత సంవత్సరం దేవాలయ నిర్మాణం చేపట్టడానికి ప్రజ లనుండి, ఇతర ప్రాంతాల భక్తుల నుండి విరాళాలు ఆలయ కమిటీ సభ్యులు సేకరించారని, చెరువు ను పూడ్చి దేవాలయం నిర్మాణం చేపట్టడం వల్ల ఇరిగేషన్ అధికారులు కేసు వేయడం వల్ల హైకోర్టు దేవాలయం నిర్మాణం ఆపడం జరిగిందని, ఇప్పటికీ సంవత్సరం గడుస్తున్నా దేవాలయానికి వసూలు చేసిన విరాళాలు తిరిగి ఇవ్వలేదని, ఇప్పటికైనా ఆలయ కమిటీ సభ్యులు సేకరించిన విరాళాలు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంపత్ ఉదయ్ కుమార్, కొమ్మెర రవీందర్ రెడ్డి, మార్గం మల్లేశం, కుమ్మరి సంపత్,సంపతి రాములు, తదితరులు కలిసి పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

**వివరాలు తెలపాడనికి సిద్ధం**

గన్నేరువరం మండల పరిధిలోని మాదాపూర్ గ్రామంలో గత సంవత్సరం రామాలయం నిర్మాణానికి సేకరించిన విరాళాలపై కమిటీ చైర్మన్ మ్యాదరి శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు గిట్టనివారు అసత్య ప్రచారం మానూకోవాలని, రామాలయ నగదు వివరాలు ఎప్పుడంటే అప్పుడూ బహిర్గతం చేయడానికి సిద్దంగా ఉన్నామని సోమవారం వెల్లడించారు. రామాలయాన్ని రాజకీయానికి ముడిపెడుతూ సోషల్ మీడియాలో కొందరు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవలని శ్రీనివాస్ హెచ్చరించారు. ఆలయ నిర్మాణం అనేది గ్రామస్తుల అందరి నిర్ణయంపై ఆధార పడి ఉందన్నారు. గ్రామ సమస్యలను రాజకీయాలకు ముడిపెట్టడం తగదన్నారు. జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ వాళ్లు అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:**

గన్నేరువరం మండలంలో పారువెల్ల గ్రామానికీ చెందిన వివిధ పార్టీలకు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో జోష్ పెరిగింది. మండలంలోని అన్నీ గ్రామాల్లో బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ కు కార్యకర్తలు క్యూ కడుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి తెలిపారు. అభివృద్ధిని కోరుకొనే నాయకులందరూ కాంగ్రెస్‌లో చేరుతున్నట్లుగా తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ జరుపుతున్న కృషికి ఆకర్షితులై కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నట్లు గా తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పారువెల్ల గ్రామానికి చెందిన, పలువురు యాదవ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరగా వారికి ముస్కు ఉపేందర్ రెడ్డి, కటకం తిరుపతి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలువాల కోటి, చిటుకురి అనంత రెడ్డి, సంగు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

GENERAL NEWS

# కేంద్రంలో బిజెపిని ఇంటికి సాగనంపాలి

**ఇండియా కూటమిని గెలిపించాలి**

**సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

ప్రజలను వంచించిన అబద్ధాల కోరు నరేంద్ర మోదీని, మతోన్మాద ముసుగులో దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీని ఇంటికి సాగనంపాలని, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలేని బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ని ఓడించి సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శిలు, మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ మర్రి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన నారాయణ మాట్లాడుతూ పది సంవత్సరాల బీజేపి పరిపాలనలో మతోన్మాదం పెరిగిపోయిందని, హిందువులు, మైనార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు అనేక కుట్రలు పన్నారని ఆరోపించారు. ఆలిని ఏలుకోనోడు దేశాన్ని ఎలా పాలించగలుగుతాడని ప్రశ్నించారు. నరేంద్ర మోడీకి వివాహ వ్యవస్థపై గౌరవం లేదని, తాళి విలువ తెలియదని ఎద్దేవా చేశారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో మోడీ వైఫల్యం చెందారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా, అభివృద్ధి పనులు చేపట్టని బండి సంజయ్‌కి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా చురుకుగా వ్యవహరించిన సంజయ్‌ని ఎందుకు ఆ పదవి నుంచి దించిందో అందరికీ తెలుసని అన్నారు. పనిచేయలేని వ్యక్తులను ఎన్నుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని, సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని సీపీఐ శ్రేణులకు నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ పయనం ఎటువైపు ఉంటుందో ఈ ఎన్నికల ఫలితాల ద్వారా తేటతెల్లమవతుందన్నారు. పదేళ్ల పాలనలో మోడీ అనుసరించిన విధానాలతో దేశ ప్రగతి తిరోగమనంలో ఉందని విమర్శించారు. ఈసారి కూడా మోడీ అధికారంలోకి వస్తే మనువాద సిద్ధాంతాన్ని, ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తూ మత వైషమ్యాలు రెచ్చగొడుతారని ఆయన ఆరోపించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే కులగణన జరిగి తీరుతుందని, తద్వారా ఆయా కులాలకు రిజర్వేషన్ల ప్రకారం మేలు చేకూరుతుందన్నారు. మతోన్మాద బీజేపీని, అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఎంపీగా బండి సంజయ్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఉద్రేకపూరిత ప్రసంగాలు, మతం పేరిట యువతను రెచ్చగొట్టడమే తప్ప యువతకుగాని, ప్రజలకుగాని చేసింది శూన్యమని విమర్శించారు. ఎంపీ లాడ్స్ కింద బండికి రూ.25 కోట్లు మంజూరు కాగా, కేవలం 5 కోట్లు మాత్రమే అభివృద్ధి పనులకు వెచ్చించారని, మిగిలిన 20 కోట్లను నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులకు కేటాయించడం చేతకాకపోవడం వల్ల మురిగిపోయాయని రాజేందర్ రావు ఆరోపించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, సిద్దిపేట, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, జిల్లాల సీపీఐ కార్యదర్శులు మంద పవన్, కర్రె బిక్షపతి, గుంటి వేణు, వెన్న సురేష్, తాండ్ర సదానందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, గడిపె మల్లేష్, ఆదరి శ్రీనివాస్, కసిరెడ్డి మణికంఠ రెడ్డితోపాటు వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తప్పు చేసి ఉంటే నన్ను క్షమించండి..

**'బండి' కోసమే కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థి**

**చౌరస్తాలో నిలబెడితే కాంగ్రెసోళ్లే సైతం గుర్తుపట్టరు**

**మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:**

'తంగళ్లపల్లి ప్రజలకు నా మీద కోపం వచ్చినట్లు ఉంది. మొన్నటి ఎన్నికల్లో కొంచెం మెజార్టీ తగ్గించారు. నేను తెలిసో తెలియకనో తప్పు చేసి ఉంటే నన్ను క్షమించండి. కరెంట్ కోతలు, నీళ్ల కష్టాలు, బోనస్ సంగతి పక్కన పెట్టిండు, తంగళపల్లి బ్రిడ్జి కింద నీళ్లు లేకుండా చేశారు. బీజేపోళ్లు డైరెక్ట్‌గా 400 సీట్లు వస్తే మొత్తం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటున్నారు. ఇలాంటి కుట్రలను తిప్పికొట్టాలంటే కచ్చితంగా పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఉండాలె. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థిని నిలబెట్టింది. ఆయనను తంగళ్లపల్లి చౌరస్తాలో నిలబెడితే కాంగ్రెసోళ్లే గుర్తుపట్టరు' అని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఈ ప్రాంతంలో ఎవరికీ తెలియదని.. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసమే డమ్మీ అభ్యర్థిని పెట్టారని సంచలన ఆరోపణలు చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్, గాంధీ చౌక్, తెలంగాణ చౌక్‌లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి.. కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థిని నిలబెట్టిందని.. ఆయనను తంగళ్లపల్లి చౌరస్తాలో నిలబెడితే కాంగ్రెసోళ్లే గుర్తుపట్టరు అని కేటీఆర్ పేర్కొన్నారు. 'తంగళ్లపల్లి ప్రజలకు నా మీద కోపం వచ్చినట్లు ఉంది. మొన్నటి ఎన్నికల్లో కొంచెం మెజార్టీ తగ్గించారు. నేను తెలిసో తెలియకనో తప్పు చేసి ఉంటే నన్ను క్షమించండి. కరెంట్ కోతలు, నీళ్ల కష్టాలు, బోనస్ సంగతి పక్కన పెట్టిండు, తంగళపల్లి బ్రిడ్జి కింద నీళ్లు లేకుండా చేశారు. బీజేపోళ్లు డైరెక్ట్‌గా 400 సీట్లు వస్తే మొత్తం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటున్నారు. ఇలాంటి కుట్రలను తిప్పికొట్టాలంటే కచ్చితంగా పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఉండాలి' అని కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 12 సీట్లు గెలిస్తే.. కేసీఆర్ మళ్లీ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మంచిగా ఉండే అనుకునేటోళ్లు కారు గుర్తుకు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. మన అవసరాలను కాదని గోదావరి నీళ్లను కర్ణాటక, తమిళనాడు మళ్లిస్తాడంట మోడీ. ఇలాంటి కుట్రలను ఎదుర్కొవటం బీజేపీ, కాంగ్రెస్ వాళ్ల తోని అయ్యే పని కాదు. జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను యూటీ చేయాలని బీజేపీ కుట్ర చేస్తోంది. ఇక పార్లమెంట్ స్థానాలకు ఒక్కటే జిల్లా ఉండాలని రేవంత్ రెడ్డి చెబుతుండు. జిల్లాలు రద్దు కాకుండా ఉండాలంటే దానికోసం కొట్లాడాలంటే బీఆర్ఎస్ లోక్ సభలో ఉండాలె. మనకు మనకు ఎన్ని గొడవలున్నా సరే వాటిని పక్కన పెట్టండి. సిరిసిల్లలో పదేళ్లు ఆత్మహత్యలు అనే మాట వినబడలే. మళ్లీ ఇప్పుడు నేతన్నల ఆత్మహత్యలు మొదలైనయ్. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది. కరెంట్ లేదు. ఆత్మహత్యలు మొదలైనయ్. మళ్లీ బీఆర్ఎస్ గెలవాలె. తెలంగాణ పచ్చగా కళకళలాడాలె. ఉన్న నాలుగు రోజులు కష్టపడి ప్రచారం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని కేటీఆర్ స్పష్టం చేశారు.



## బైక్ ర్యాలీ చేపట్టిన బిజెపి నేతలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బిజెపి నాయకులు బండి సంజయ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం సాయంత్రం బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ బెజ్జంకి మండలం అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయలకు పైగా నిధులు కేటాయించారని, గన్నేరువరం నుండి బెజ్జంకి మీదుగా పోతారం రాజీవ్ రహదారి వరకు యోజన కింద 32 కోట్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి మంజూరు ఇప్పించారన్నారు. కాంగ్రెస్ వారు బెజ్జంకి మండలాన్ని కరీంనగర్లో కలుపుదామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రగాల్భాలు పలికి నేటికీ కలపడం లేదని , ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు . మండలానికి చెందిన కొందరు నేతలు ప్రధానమంత్రిని మోడీని కేడి అని సంబోధించడం సరికాదని , ఇప్పటికైనా వారి భాష తీరు మార్చుకుంటే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు , గ్రామ శాఖ అధ్యక్షులు సంఘ రవి , దళిత మోర్చ మండల అధ్యక్షులు వేముల శంకర్ మహిళా మోర్చా నాయకురాలు బండి పల్లి సునీత, శీలం వెంకటేశం , బొనగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవక్కపల్లిలో ధార్మికకార్య వీరగల్లు విగ్రహం గుర్తింపు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో వీరగల్లు ప్రత్యేక వర్గానికి చెందిన ధార్మిక కార్య వీరగల్లు విగ్రహాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం యువ పరిశోధక సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ దేవక్కపల్లి గ్రామంలో లభించిన శాసనం శక సంవత్సరం 993, విరోధికృత్ సంవత్సరం, ఆషాఢ మాసం, సూర్యగ్రహణం సందర్భంగా క్రీ.శ. 1071 జూన్ 30, గురువారం చెక్కబడిందన్నారు. ఈ శాసనాన్ని చరిత్రబృందమే పరిష్కరించిందని, ఈ వీరగల్లులో ఉన్న సూర్యగ్రహణ చిహ్నం వల్ల వీరగల్లుకు, శాసనానికి సంబంధమున్నట్లు చెప్పవచ్చు అని తెలిపారు. ఈ వీరుని పేరు మీదుగానే ఆ శాసనంలో పేర్కొన్న దానాలు ఇచ్చి ఉంటారు అని పేర్కొన్నారు. ఈ వీరగల్లులోని వీరుని ఆహార్యశైలి, నడినెత్తిన కొప్పు, కుడిచేతిలో కత్తి, ఎడమచేతిలో లింగంతో కనిపిస్తున్నది. మూడు అంతస్తులుగా కనిపిస్తున్న ఈ వీరగల్లు శిల్పంలో కింద వీరుడు కత్తి, లింగంతో, పైన ఎడమవైపు భాగంలో వీరుడు కత్తితో, ఎదురుగా సర్పం, పైన నిండు సూర్యుడు, కుడివైపున మూడోభాగంలో వీరుణ్ణి అప్సరాంగనలు వీరస్వర్గానికి తీసుకుని పోతున్నట్లుగా వుంటుంది అన్నారు. శాసనాధారంగా ఈ వీరగల్లు కళ్యాణీ చాళుక్యుల కాలంనాటిదని, ఆ నిండు సూర్యుడు సూర్యగ్రహణానికి సంకేతంగా చెప్పు కోవచ్చు అని తెలియజేశారు. ఆ పాము రాహు,కేతువుకు సంకేతం అని, గ్రహణదినాలు పర్వదినాలు, పుణ్యదినాలుగా భావించి ఆ రోజున ప్రాణత్యాగం చేయడం ఒక ధార్మికకార్యంగా, జన్మరాహిత్యానికి దారిగా శైవులు భావించేవారని వివరించారు. కర్ణాటక ప్రాంతంలో ఇటువంటి వీరగల్లులు చాలా లభించాయని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు పదిలోపే కనిపించాయని ఈ వీరగల్లులోని విషయంవల్ల ఇది 'ధార్మికకార్య' వీరగల్లు అని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ తెలిపారు.







# సింబల్ లోడింగ్‌లో జాగ్రత్త..!

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

ఈవీఎంల కమిషనింగ్‌ను అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించి, అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలలో మానకొండూర్ నియోజక వర్గానికి చెందిన ఈవీఎంల కమిషనింగ్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల్లో సిబ్బంది నిర్వహిస్తున్న కమిషనింగ్, బ్యాలెట్ పత్రాల ఏర్పాటు, వీవీ ప్యాట్స్ ల్లో సింబల్ లోడింగ్ పై జిల్లా కలెక్టర్ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీవీ ప్యాట్స్ ల్లో జాగ్రత్తగా సింబల్ లోడింగ్ చేయాలని సూచించారు. ఈవీఎంల కమిషనింగ్ పూర్తయిన తర్వాత ఒకటికి రెండు సార్లు మాక్ పోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. ఈవీఎంలు సరిగా పని చేస్తున్నాయో లేదో చూసుకోవాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో 395 పోలింగ్ స్టేషన్లకు బ్యాలెట్ యూనిట్స్ 990, కంట్రోల్ యూనిట్స్ 493, వీవీ ప్యాట్స్ 553 రిజర్వ్ తో కలుపుకొని కేటాయించామని పేర్కొన్నారు. అదేవిధంగా చొప్పదండి నియోజకవర్గంలో 327 పోలీస్ స్టేషన్లకు 820 బ్యాలెట్ యూనిట్స్, 408 కంట్రోల్ యూనిట్స్, 457 వీవీ ప్యాట్స్ రిజర్వుతో కలుపుకొని కేటాయించామని తెలిపారు. అలాగే మానకొండూర్ నియోజకవర్గంలో 316 పోలింగ్ స్టేషన్లకు బ్యాలెట్ యూనిట్లు 794, కంట్రోల్ యూనిట్లు 395, వీవీ ప్యాట్స్ 442 రిజర్వ్ తో కలుపుకొని అలాట్ చేశామని వెల్లడించారు. ఈ మూడు నియోజకవర్గాలకు సంబంధించి న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను సిబ్బంది చేపట్టారని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా పకడ్బందీగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కమిషనర్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ ల్లో భద్రపరుస్తారని చెప్పారు. పోలింగ్ ఒక రోజు ముందు వీటన్నింటినీ పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈవీఎం, వీవీ ప్యాట్స్ ల్లో కమిషనింగ్, సింబల్ లోడింగ్, బ్యాలెట్ పత్రాల ఏర్పాటును జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్లు కనకయ్య, రమేశ్, రాజేశ్, నరేందర్, రాజకుమార్, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని కించపరచడం అలవాటైంది..

**బీజేవైఎం రాష్ట్ర నాయకురాలు గాయత్రి**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

సంతుష్ట రాజకీయాలకు కేరాఫ్ అడ్డాగా మారిన కాంగ్రెస్ పార్టీ, వారి నాయకులకు హిందూ ధర్మాన్ని కించపరచడం బాగా అలవాటైందని బీజేవైఎం రాష్ట్ర నాయకురా లు బండారి గాయత్రి విమర్శించారు. గతం లోనే ఐ లవ్ పాకిస్తాన్ అంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేసిన అద్దంకి దయాకర్ తాజా గా.. హిందువులందరికీ శ్రీరాముడు చిన్నయ్య అవుతాడా..! సీతమ్మ చిన్నమ్మ అవుతదా అని చెప్పేసి నోటి కొచ్చినట్లు పిచ్చి కూతలు కూస్తున్నారని ఆమె మండిపడ్డారు. పొద్దున లేస్తే ఇదే పెద్ద మనిషి సోనియమ్మ అంటూ జపం చేస్తారని విమర్శించారు. గతంలో జై జీసస్ అంటూ వ్యాఖ్యలు చేశార ని తెలిపారు. మరి.. ఈయనకు జీసస్ ఏమ వుతారని ఆమె ప్రశ్నించారు. ఈయనను చూ స్తే గతంలో సుష్మా స్వరాజ్ చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయని.. 'అద్దాల మేడలో కూర్చునోడు పక్కోడి మేడ మీదకు రాళ్లు వేయరు' అని చెప్పారని అన్నారు. ఇప్పుడు ముస్లింల ఓట్ల కోసం హిందూ ధర్మాన్ని కించపరుస్తున్న వారందరూ అదే విషయాన్ని గుర్తుపెట్టుకుంటే బాగుంటుందని హితవు పలికారు.



తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992